సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

98490 98674

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



కేజీహెచ్‌లో వృద్ధురాలి పింఛన్ అందిస్తున్న సచివాలయ ఉద్యోగి శాంతి రాజు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలేనికి వృద్ధురాలు కొమనపట్టి పేరమ్మ అనారోగ్యంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఆమె పింఛన్ తీసుకునేందుకు రాలేని పరిస్థితిలో ఉండటంతో అక్కిరెడ్డిపాలెం సచివాలయ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లంకా శాంతిరాజు శనివారం కేజీహెచ్‌కు వెళ్లి, వృద్ధురాలి బయోమెట్రిక్ తీసుకుని వృద్ధాప్య పింఛన్ రూ.3000, ఆమె బంధువుకు అందజేశారు. దీంతో వారు సెక్రటరీకి కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ఆలయ ప్రాంగణంలో అదీప్‌రాజ్‌ను సత్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు గెంజిపేటలోని అంగల పరమేశ్వరి అమ్మవారిని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి, దర్శనాల అనంతరం సత్కరించింది. కార్యక్రమంలో నాయకులు సుందరపు అప్పారావు, బొద్దపు శ్రీను, గెంజి నాగేశ్వరరావు, సురేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి



శనీశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం: శని త్రయోదశిని పురస్కరించుకుని భక్తులు శనైశ్చరునికి ప్రత్యేక పూజలు చేశారు. 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలోని ఉమారామ లింగేశ్వరాలయం ఎదురుగా గల ఆలయంలో భక్తులు పూజలు చేశారు. నువ్వుల నూనెతో శనీశ్వరుని అభిషేకించి, దానాలు ఇచ్చారు. విఘ్నాలు తొలగాలని ప్రార్థించారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



పట్టాలు అందుకున్న విద్యార్థులు

గాజువాక: విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని గాజువాక మండల విద్యాశాఖాధికారి ఎం.సునీత అన్నారు. స్థానిక భాస్కర్ విద్యానికేతన్‌లో శనివారం నిర్వహించిన యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవంలో ఆమె పాల్గొని, పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు, కరస్పాండెంట్ రమాదేవి, జిప్సా కార్యదర్శి బి.శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
✆ 7997958388, 9912440606

వృద్ధుల వేదనకు చంద్రబాబే కారణం

- పెన్షన్లు ఇవ్వకుండా అడ్డుపడింది ఆయనే
- వలంటీర్ వ్యవస్థ లేకుండా చేయడమే టీడీపీ అజెండా
- వచ్చే ఎన్నికల్లో వారి కుతంత్రాలకు చెక్ చెప్పాలి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్
- 76, 79 వార్డుల్లో ముమ్మర ప్రచారం



అగనంపూడి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, అభిమానులు

అగనంపూడి: వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ అందకుండా చేసి, వారి వేదనకు చంద్రబాబు కారకుడయ్యారని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి, గాజువాక నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. సేవాభావంతో పని చేస్తున్న వలంటీర్ వ్యవస్థనే లేకుండా చేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందకుండా చేయడమే చంద్రబాబు నాయుడు ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. 79వ వార్డు పాత అగనంపూడి, కర్ణవానిపాలెం, శనివాడ, ఉప్పర కాలనీ, శాంతినగర్, కుమ్మరవీధుల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ నేడు పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు యాతన పడ్డారంటే టీడీపీయే కారణమన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం చంద్రబాబు నైజమన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పకపోతే ప్రతీ నెలా ఒకటో తేదీ దేవుడెరుగు, నెలనెలా పింఛన్ అందుతుందనే నమ్మకం పింఛన్‌దారుల్లో ఉండదన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు శ్రీరామరక్ష అని తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాలతో కదం తొక్కారు. వైఎస్సార్‌సీపీ నినాదాలతో హోరెత్తించారు. మహిళలు ఎక్కడికక్కడ ఎదురేగి అమర్‌కు హారతులు పట్టారు. కుంకుమ దిద్దారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ జి.పూర్ణానందశర్మ (పూర్ణ), 85వ వార్డు నాయకులు ఇల్లపు ప్రసాద్, జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, గుర్రం శ్రీను, మామిడి శ్రీను, రాము, సోమునాయుడు, జెర్రిపోతుల సోమునాయుడు, వ్యాసశర్మ, రవిచంద్రారెడ్డి, గళ్ల బొరయ్య, గణపతి, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాకకు ప్రత్యేక గుర్తింపు తెస్తా

పెదగంట్యాడ: ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే గాజువాకకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం 76వ వార్డు పరిధి నడుపూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పూలజల్లులు కురిపించారు. మంగళహారతులు ఇచ్చారు. అనంతరం నడుపూరు గ్రామ దేవత పైడిమాంబ ఆలయంలో పూజలు చేసిన ఆయన ఇంటింటికీ వెళ్లారు. వైఎస్సార్ సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో బోయవీధి, శెట్టిబలిజవీధి, ఆర్యవైశ్యులవీధి, శీరవానిపాలెం, కుమ్మరివీధి, కంసాలవీధి తదితర ప్రాంతాల్లో జోరుగా ప్రచారం చేశారు. ఓటర్లనుకలిసి, కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యే అభ్యర్థి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు మేలు

గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు మేలు చేశారని.. అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే కలిగే ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. ఒక వేళ వారు అధికారంలోకి వస్తే అభివృద్ధి పక్కన పెట్టి కుమ్ములాటతోనే సరిపెట్టేస్తారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు మంత్రి శంకరనారాయణ, తాటికొండ జగదీష్, ఉరుకూటి అప్పారావు, మంత్రి మంజుల, శరత్, గొంప రమేష్, రెడ్డి జగన్నాథం, రామలక్ష్మి, విమలా థామస్, మొల్లి చిన్న, ప్రసాద్, తిప్పల స్వాతి, ఉమ, సరోజిని, కాకినాడ పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

మీ నాన్నను చూస్తున్నట్లే ఉంది



కొబ్బరి బొండాల దుకాణదారునితో మాట్లాడుతున్న అమర్

అగనంపూడిలో కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తి ' నేను మీ నాన్న క్లాస్‌మేట్‌ని' అని పరిచయం చేసుకున్నారు. 'నిన్ను చూస్తుంటే మళ్లీ గురునాథరావు వస్తున్నట్టే ఉంది' అని సంతోషం వ్యక్తం చేశారు. అమర్‌తో కలిసి ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు.



79వ వార్డులో అమర్‌నాథ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు, కార్యకర్తలు

పింఛన్ రాలేదు బాబూ..

అమర్‌నాథ్ తమ ఇంటి వైపు వస్తున్నారని తెలిసి ఓ 80 ఏళ్ల వృద్ధురాలు ఇంటి బయట కూర్చుని, ఎదురుచూశారు. అమర్‌నాథ్ ఆమెను పలకరించడంతో 'పింఛన్ రాలేదు బాబూ' అంటూ దీనంగా చెప్పారు. పెన్షన్ కోసం వెళ్తే సాంకేతిక కారణాలతో తిప్పి పంపిస్తున్నారని చెప్పారు. అక్కడే ఉన్న మరికొందరు పింఛన్‌దారులు కూడా అదే విధంగా చెప్పడంతో అక్కడి నాయకులతో మాట్లాడి.. వెంటనే వారికి పింఛన్ ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయం సాధిస్తుందని, యథావిధిగా సంక్షేమ ఫలాలు మీ ఇంటి వద్దకే చేరుతాయని వారికి భరోసా ఇచ్చారు.



పింఛన్ రాలేదని అమర్‌నాథ్‌తో చెబుతున్న వృద్ధురాలు

ఒంటరి మహిళ విన్నపం



పెన్షన్ రావడం లేదని అమర్‌నాథ్‌కు తెలియజేస్తున్న ఒంటరి మహిళ

నడుపూరు ప్రాంతం శెట్టి బలిజవీధికి చెందిన పంచదార్ల లక్ష్మి అనే ఒంటరి మహిళ తనకు పెన్షన్ రావడం లేదని అమర్‌నాథ్ దృష్టికి తీసుకువచ్చింది. స్పందించిన ఆయన ఆమె వివరాలు తీసుకుని, వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని నాయకులకు సూచించారు.



అమర్‌నాథ్‌కు హారతి ఇస్తున్న మహిళలు



76వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు



76వ వార్డులో కరపత్రాలు అందజేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న అమర్‌నాథ్

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

పార్టీలో చేరిన జనసేన, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు



మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో పార్టీలో చేరిన అగనంపూడి జనసేన నాయకులు, కార్యకర్తలు



అప్పికొండ మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో మంత్రి అమర్ సమక్షంలో పార్టీలో చేరిన జనసేన నాయకులు

అగనంపూడి: వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. 79వ వార్డు పాత అగనంపూడి పరిసర ప్రాంతాలకు చెందిన 2 వందల మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన, ఇతర పార్టీలకు చెందిన 2 వందల మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి అమర్‌నాథ్ వారికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లపు ప్రసాద్, బొద్ధ గోవింద్, బలిరెడ్డి నాగేశ్వరరావు, గుర్రం శ్రీను, జెర్రిపోతుల సోమునాయుడు, మామిడి శ్రీను, రాము, నాయుడు, గొల్లవిల్లి నరసింగరావు, గణపతి, ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

● వార్డు వైఎస్సార్‌సీపీ మీడియా కన్వీనర్ మామిడి సోమునాయుడు ఆధ్వర్యంలో 2 వందల మంది జనసేన కార్యకర్తలు మంత్రి అమర్‌నాథ్ సమక్షంలో పార్టీలో చేరారు. అమర్‌నాథ్ గృహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన వారికి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ చంద్రబాబుకు తొత్తులా మారడంతో విసుగు చెందిన జనసేన కార్యకర్తలు .. ముఖ్యమంత్రి జగన్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, గొల్లవిల్లి సురేష్, జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, కొశిరెడ్డి రమణారావు, తమ్మిన చైతన్య, సాయి, సురేష్, శివ, ప్రశాంత్, రేవంత్, గణేష్, పండు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

- ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశాడని ఆగ్రహం
- హోటల్‌కు పిలిపించి నిర్బంధం
- కిటికీ నుంచి దూకేసిన యువకుడు.. తీవ్రగాయాలు



చికిత్స పొందుతున్న సలాది కిరణ్

అక్కిరెడ్డిపాలెం: ఉద్యోగాలు ఇప్పిస్తానని నగదు తీసుకున్న యువకుడిని హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు వ్యక్తులు హోటల్ గదిలో బంధించి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. వివరాలివి.. విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన సలాది కిరణ్ (29) విశాఖ, హైదరాబాద్‌ల్లో లాజరస్ సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ కంపెనీ నిర్వహిస్తున్నాడు. ఇతడు హైదరాబాద్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తనకు పరిచయం ఉన్న యశ్వంత్ ద్వారా నలుగురు నిరుద్యోగుల నుంచి రూ.4 లక్షలు తీసుకున్నాడు. తర్వాత ఉద్యోగాలు ఇవ్వకుండా కాలం వెళ్లదీశాడు. అనంతరం కిరణ్ హైదరాబాద్ నుంచి ఎస్.కోట వచ్చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ నుంచి యశ్వంత్‌తో పాటు నలుగురు వ్యక్తులు గాజువాకలోని ఓ హోటల్‌లో రూమ్ తీసుకుని కిరణ్‌కు ఫోన్ చేసి రమ్మని పిలిచారు. అక్కడ కిరణ్‌పై దాడిచేశారు. వారి నుంచి తప్పించుకునేందుకు కిరణ్ హోటల్ పై అంతస్తులో బాత్రూం నుంచి కిందికి దూకేయడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో ఆ నలుగురు వ్యక్తులు కిరణ్‌ను నగరంలోని పందిరిమెట్ట ప్రాంతంలోని ఓ చిన్న ఆస్పత్రిలో చేర్పించి పరారయ్యారు. బుధవారం స్పృహలోకి వచ్చిన కిరణ్ ఫోన్ ద్వారా తన చిన్నాన్నకు చెప్పడంతో ఆయన కిరణ్ సోదరుడికి సమాచారం అందించారు. కిరణ్ సోదరుడు గాజువాక పోలీసులకు తెలియజేయడంతో వారు ఆస్పత్రికి చేరుకొని, వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. దీనిపై గాజువాక సీఐ శ్రీనివాసరావును వివరణ కోరగా నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకున్న కిరణ్‌ను.. వారంతా హోటల్‌కు పిలిచారని.. అక్కడకు వచ్చిన అతడు భయపడి హోటల్‌లోని కిటికీ నుంచి దూకేయడంతో గాయాలపాలయ్యాడని తెలిపారు. అయితే, కేసును నీరుగార్చేందుకు విజయవాడకు చెందిన టీడీపీ రాష్ట్ర నాయకుడు ఒకరు గాజువాక పోలీస్ స్టేషన్‌కు ఫోన్లు చేస్తున్నారని కిరణ్ బంధువులు ఆరోపిస్తున్నారు. కిరణ్ సోదరుడిని కూడా ఆ వ్యక్తి బెదిరిస్తున్నాడని తెలిపారు. కాగా బుధవారం వెలుగులోకి వచ్చినా.. గాజువాక పోలీసులు ఇప్పటివరకు దాడికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కిరణ్ బంధువులు ఆరోపిస్తున్నారు. కిరణ్‌పై హోటల్‌లో దాడికి పాల్పడిన దృశ్యాలు సీసీ టీవీలో రికార్డు అయ్యాయని కిరణ్ సోదరుడు తెలిపారు.

మురుగు సమస్యకు పరిష్కారం



జేసీబీతో గట్టును తొలగిస్తున్న ప్రజారోగ్య విభాగం సిబ్బంది

గాజువాక: గ్రేటర్ పరిధి 70వ వార్డు టీవీఎస్ కాలనీలో మురుగునీటి సమస్యను జీవీఎంసీ అధికారులు పరిష్కరించారు. కాలనీ నుంచి మురుగు నీరు దిగువ ప్రాంతానికి పోకుండా ఒక ప్రైవేట్ స్థలం వద్ద గట్టు వేయడంతో సమస్య ఏర్పడింది. రెండు వారాలుగా మురుగునీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు అవస్థలు పడ్డారు. దీనిపై స్పందించిన గాజువాక జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. దీంతో గాజువాక జోనల్ సహాయ ప్రజారోగ్యాధికారి ఆధ్వర్యంలో శానిటరీ సూపర్‌వైజర్ బి.వి.రామారావు తదితరులు ప్రైవేట్ స్థలంలో గట్టును జేసీబీ సహాయంతో తొలగించడంతో పాటు కాలువలోని పూడికలను తొలగించి సమస్యను పరిష్కరించారు.

'ఉక్కు' కార్మికులకు వేతనాలు చెల్లించాలి



ధర్నాలో ప్రసంగిస్తున్న రామస్వామి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణం వేతనాలు చెల్లించాలని స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి డిమాండ్ చేశారు. సీఐటీయూ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఉక్కు అడ్మిన్ కూడలి వద్ద శనివారం చేపట్టిన ధర్నాలో యాజమాన్యానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రామస్వామి మాట్లాడుతూ కార్మికులకు జీతాలు చెల్లించడంలో యాజమాన్యం కావాలనే జాప్యం చేస్తోందన్నారు. రూ.2500 కోట్లు అమ్మకాలు జరిగినా కనీసం రూ.80 కోట్లతో కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితిలో యాజమాన్యం లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాలతోనే కార్మికుల జీతాల చెల్లింపు జాప్యం చేస్తోందని ఆరోపించారు. యూనియన్ అధ్యక్షుడు వై.టి.దాస్, మిత్రపక్షాల నాయకులు డి.వి.రమణారెడ్డి, డి.సురేష్‌బాబు, సీహెచ్. సన్యాసిరావు ప్రసంగించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా, పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన భార్యాభర్తలు



అండిబోయిన లక్ష్మి, అప్పారావులకు బంగారు పతకాలు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

పెదగంట్యాడ: అంతర్జాతీయ యోగా పోటీల్లో అండిబోయిన లక్ష్మి, పవర్ లిఫ్టింగ్‌లో అండిబోయిన అప్పారావు సత్తా చాటారు. భార్యాభర్తలిద్దరూ బంగారు పతకాలు సాధించారు. సమైక్య భారత్ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేపాల్‌లోని పోకారా స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ గేమ్స్–2024 యోగా పోటీలో హైకోర్టు న్యాయవాది, యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. అలాగే పవర్ లిఫ్టింగ్ 93 కిలోల బాడీ వెయిట్ విభాగంలో మాస్టర్ టూ క్యాటగిరిలో స్టీల్ ప్లాంట్‌లో బీఎఫ్ డిపార్టుమెంట్‌లో ఫోర్‌మన్‌గా పని చేస్తున్న అండిబోయిన అప్పారావు బంగారు పతకం సాధించారు. విజేతలకు శివ తివారీ, కోంగీ, పంకజ్ గొలా బంగారు పతకాలను ప్రదానం చేశారు. జ్ఞాపికలను బహూకరించారు.

1150వ రోజుకు 'ఉక్కు' రిలే దీక్షలు

కూర్మన్నపాలెం: కార్మిక వర్గాన్ని దెబ్బ కొట్టాలనే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని తెర మీదకు తెచ్చారని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఐక్య పోరాటాలతో ఎదుర్కొంటామని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో శనివారం, 1150వ రోజు సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాటాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన తీరును మార్చుకుని స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి 'నా ఆరోగ్యం - నా హక్కు' నినాదం



ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతిని సత్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నినాదం ' నా ఆరోగ్యం–నా హక్కు' ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అగనంపూడి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె.భారతి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో ప్రజా సంఘాల ప్రతినిధులు ఆమెను సత్కరించారు. ఆమె మాట్లాడుతూ పౌరులందరూ ఆరోగ్యంగా జీవించే హక్కుపై అవగాహన కల్పించడమే ఈ సంవత్సరం యొక్క థీమ్ అని పేర్కొన్నారు. వాటిపై విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆరోగ్య సూచనలు పాటించాలన్నారు. అనకాపల్లి జిల్లా పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నరసింహమూర్తి రూపొందించిన పొట్టి శ్రీరాములు పుస్తకాలను ఆవిష్కరించారు. వైద్యులు ఉష, పి.గోపీకృష్ణ, ఐటీసీ ఇన్‌చార్జి రవి, సుజాత, ప్రజా సంఘాల నాయకులు బి.సత్యనారాయణ, ఎం.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీతో పొత్తు ఉక్కును అమ్మడానికా?'

గాజువాక: బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ భాగస్వామిగా చేరిన టీడీపీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షిస్తుందంటూ ఆ కూటమి విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్, గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ప్రకటించడం హాస్యాస్పదమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారి ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందన్నారు. ఎందరో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. ప్లాంట్‌ను అష్టదిగ్బంధం చేసి నష్టాల్లోకి నెట్టి ప్రధానమంత్రి మోదీ అనుకూల కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలో బీజేపీ ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు ద్రోహం చేస్తున్న బీజేపీతో టీడీపీ, జనసేన పొత్తు వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ మరింత ప్రమాదంలో పడిందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి వల్ల స్టీల్‌ప్లాంట్‌ను రక్షించలేరని, అమ్మకానికే మార్గం సుగమం చేస్తారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర ద్రోహం చేసిన బీజేపీ సాయంతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించడంతో పాటు విశాఖ రైల్వేజోన్‌ను, విశాఖ మెట్రో రైల్‌ను సాధిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించడం విశాఖ ప్రజలను మరోసారి మోసం చేయడమేనని తాము భావిస్తున్నామన్నారు. వారి మోసకారి మేనిఫెస్టోలను నమ్మొద్దని కోరారు.

PUBLIC NOTICE

This Public Notice is for the General information of the Public that Land Admeasuring Ac.04.50 Cents in Sy.Nos.64/29, 64/30 of Sanjeev Colony, Pedagantyada Mandal, Visakhapatnam is owned by Smt. C. Lakshmi (W/o of Late Sri. C.N. Rao), who is currently being represented by her G.P.A Holder, Sri. Dr. K. Nageswara Rao before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati in W.P.No.13784/2023, W.P.No.29427/2023, W.A.No.943/2023, with respect to the said land.

It is further informed that; the Hon'ble High Court Chief Justice bench vide Order Dt.21.03.2024 in W.A.No.943/2023 had issued an order of Status Quo and the same is pending adjudication before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati. The Govt. of Andhra Pradesh had also filed WA.No.115/2024 on 6th Feb, 2024 assailing the Order passed by Learned Single Judge of AP High Court, allotting RH pattas to alleged claimants, who are now discovered as Fraudulent, Dubious and Nefarious R-Card claimants in the above referred Sy.Nos.64/29 and 64/30, belonging to my Client.

In the meanwhile, it has come to our notice that, various fraudulent persons who are claiming themselves as owners of Plots in the said Survey Numbers are inducing people to purchase the same. It is informed to the Public at large, to be vary and beware of such fraudulent people and not to fall prey to any self-proclaimed owners of any plot situated in Sy.Nos 64/29, 64/30 of Pedagantyada Village and Mandal, Vishakhapatnam District belonging to my Client, Smt. C. Lakshmi (W/o of Late Sri. C.N. Rao).

N.ASHWANI KUMAR, Advocate,
ANDHRA PRADESH HIGH COURT
Invicon Towers, Door No: 60-3-11/2, 3rd Floor,
Besides Metropolitan Hotel Road, Ramachandra Nagar,
Vijayawada-520008. **Phone: +91-84659-94242.**

Dt.07.04.2024